విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది. 09.06.2017.

# <u>పరీక్షా కేంద్రాల వద్ద "144వ సెక్షన్" ఉత్తర్వులు</u>

ది.11.06.2017వ తేది విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని టూటౌన్, కృష్ణలంక, మరియు మాచవరం పోలీస్ స్టేషన్ల పరిధిలోని 4 పరీక్షా కేంద్రాలలో, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఎ.పి.పి.ఎస్.సి)కు సంబందించిన స్క్రీనింగ్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) హాస్టల్ వెల్‌ఫేర్ ఆఫీసర్, గ్రేడ్-2 (పురుషులు మరియు స్త్రీలు) ఇన్ ఎ.పి బిసి వెల్‌ఫేర్ సబార్డినేట్ సర్వీసెస్‌కు సంబందించిన పరీక్షలు జరుగనున్నాయి. .

పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్, ఐ.పి.ఎస్. గారు పరీక్షలు జరుగబోవు కేంద్రాల వద్ద ***<u>ది.11.06.2017 వ తేది "144 (2) సి.ఆర్.పి.సి. సెక్షన్'</u>*** అమలుకు ఉత్తర్వులు జారీ చేయడమైనది.

"144వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు, కర్రలు, ఆయుధాలు మరియు రాళ్ళు వంటి వాటిని పట్టుకుని తిరగరాదు.

-- xx --